# నియోజకవర్గ ప్రజలందరికీ
# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- బొకేలు, శాలువాలు వద్దు**




**సత్తుపల్లి, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):** సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం మనందరం క్షేమంగా, అభివృద్ధిలో ముందు ఉన్నామని, నేటి నూతన సంవత్సరం 2026 ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో అభివృద్ధి బాటలో

మిగతా 2 లో...


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం





ఖమ్మం
గురువారం | 1 | జనవరి | 2026 ◆ పేజీలు : 6




## భద్రాద్రి రామయ్య ఆలయానికి...
# నూతన శోభ

**భద్రాద్రి ఆలయ మాస్టర్ ప్లాన్ పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ ఐఏఎస్ తో సమీక్షించిన మంత్రి తుమ్మల**

- జూలై 23 2027 నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్లపై సమీక్ష
- భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలి
- దశల వారీగా మూడు ఏళ్ళలో విస్తరణ పనులు పూర్తి చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన
- కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు
- దేవాదాయ శాఖ కమీషనర్ కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక దక్షిణ అయోధ్యగా పేరు గాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. మార్చి 2026 లో శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో రూ. 34కోట్లు విడుదల చేయడం తో భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని,ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు (మాస్టర్ ప్లాన్) ముఖ్యమంత్రి ఆమోదం తో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు.దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి. భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు.బుధ వారం నాడు హైదరాబాద్ సచివాలయం లో దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ తో ఆలయ

మిగతా 2 లో...

# ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడింది...




**15 కోట్లతో బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాలు...**

**11 లక్షలతో వన సంరక్షణ**

**సమితి హాల్ ప్రారంభోత్సవం..**


**ప్రజా పాలనలో అర్హులకు ఇందిరమ్మ గృహాలు.**

**కల్లూరు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ, సమాచార మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ లాఖలో 15 కోట్ల రూపాయల వ్యయం తో బుధవారం నారాయణపురం గ్రామం నుండి పేరువంచ గ్రామం మరియు పేరువంచ గ్రామం నుండి కుప్పెన కుంట్ల గ్రామం వరకు ఏడు కోట్ల రూపాయలతో కొర్ల గూడెం నుండి

మిగతా 2 లో...

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేద్దాం ..

**ఖమ్మం జిల్లాను అగ్ర స్థానంలో నిలుపుదాం- చైతన్య జైని జిల్లా విద్యాశాఖ అధికారి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధ వారం ఖమ్మం నూతన కలెక్టరేట్ భవనములోని సమావేశ మందిరంలో , ఖమ్మం జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు మరియు పిఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ఒక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనేక అంశాల పైన సమీక్షించారు.ముఖ్యంగా ఎఫ్ ఎల్ ఎస్– ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ, రాబోవు ఫిబ్రవరి మరియు మార్చి నెలలలో దేశవ్యాప్తంగా జరుపబోవు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పైన అందరు

మిగతా 2 లో...

# నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి... )

ముందు ఉండాలని, ఇంకా,ఇంకా అభివృద్ధి చెందాలని, విద్యార్థులు, రైతులు,ప్రజలు నూతన సంవత్సర సందర్భంగా మంచి గోల్ ఫిక్స్ చేసుకొని, చదువులో,పంటలలో,వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని,ఉద్యోగాలు సంపాదించాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. మాకు శుభాకాంక్షలు తెలియజే యాలి అనుకునేవారు బొకేలు,శాలువాలు తీసుకురావద్దు అని, చదువుకునే చిన్నారులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్,పెన్నులు, బ్యాగులు, కంపాస్ లు, ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిల్, దుప్పట్లు తీసుకొని రావాలని, ఏదైనా పదిమందికి ఉపయోగపడేలా ఉండాలని అదేవిధంగా, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు జనవరి 3వ తేదీన 10 మందికి ఉపయోగపడే వాటిని తీసుకురావాలని, నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలంటూ ఆమె మన స్ఫూర్తిగా కోరినారు.

## కొత్తూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు సర్పంచ్, ఉప సర్పంచ్



**సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి)** కొత్తూరు గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను నూతనంగా ఎన్నికైన కొత్తూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూరు రైతులు, ప్రజలు నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అభివృద్ధిలో ముందు ఉండాలని, గత సంవత్సరానికి,ఈ నూతన సంవత్సరం 2026 అభివృద్ధిలోనూ ముందుండాలని, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఏర్పడిన పాలకవర్గంతో కొత్తూరు గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని, నూతన సంవత్సర సందర్భంగా ఉత్తమ గ్రామపంచాయతీకి పాలకవర్గం అందరి తరపున కృషి చేస్తామని, శుభాకాంక్షలు తెలియజేశారు.

# భద్రాద్రి రామయ్య ఆలయానికి నూతన శోభ

(మొదటి పేజీ తరువాయి... )

విస్తరణ పనులు పై మంత్రి తుమ్మల చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం 1664 లో భక్త రామదాసు నిర్మాణం చేశారు. పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం ...**

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి.

**గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు:**

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమీషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి మరియు గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్,తాగునీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. 2003 లో 2015 లో గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు పై ఎండోమెంట్ కమీషనర్ కు మంత్రి తుమ్మల తన అనుభవాలు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉండాలని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల ప్రభుత్వ విధానం వివరించారు.

## ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడింది పొంగులేటి...

(మొదటి పేజీ తరువాయి... )

అశ్వరావుపేట రహదారి వరకు బీటీ రోడ్డు నిర్మాణం, కొత్త నారాయణపురం గ్రామం నుండి నాగార్జునసాగర్ ఎన్ ఎస్ పి కెనాల్ వరకు బి టి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కల్లూరు పట్టణంలోని అటవీ శాఖ ఆధ్వర్యంలో 11 లక్షల రూపాయలతో నిర్మించిన అటవీ శాఖ వన సంరక్షణ సమితి హాల్ ప్రారంభించారు. ముందుగా కల్లూరు మండలంలోని జరిగిన స్థానిక గ్రామ పంచాయతీల సమరంలో ప్రజా దీవెనలతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఆయా గ్రామాల సర్పంచ్ లను దృశ్యాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని ప్రజా పాలనలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు అర్హులకు ఇందిరమ్మ గృహాల మంజూరు మరియు 21 వేల కోట్లతో 25 లక్షల రైతులకు రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అర్హులకు గృహ జ్యోతి, తెలంగాణ ఆడపడుచులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదోడి అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని గడిచిన 10 సంవత్సరాలలో కుంటూ బడిన అభివృద్ధి ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజా అభీష్టం మేరకు ప్రజా అభివృద్ధి వడివడిగా జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ గృహాలు మంజూరి చేయడం మరియు మూడు ద పాలుగా రాష్ట్రంలో అర్హులకు గృహాలు మంజూరు జరుగుతుందని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల లో ప్రజలలో ఉండే నాయకులను ఎన్నుకొని నియోజకవర్గ వారీగా మున్సిపాలిటీలో జై కేతనం అందించాలని ఆకాంక్షించారు. కల్లూరు మండల ప్రజానీకానికి కాంగ్రెస్ శ్రేణులకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కనిగిరి వన రక్షణ సమితి కార్యాలయాన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ తో కలిసి ప్రారంభించారు. కనిగిరి కొండల 35 వేల ఎకరాలను పరిరక్షణలో భాగంగా అటవీ శాఖ గూడూరు లోకవరం గ్రామాల లో




విధులు నిర్వహిస్తున్న అటవీ శాఖ సిబ్బంది మరియు వన రక్షణ సిబ్బందిని అభినందించారు. అటవీ పరిరక్షణ చాలా అవసరం, చెట్లు పరిరక్షణ మన అందరి బాధ్యత అని పొంగులేటి అన్నారు. అడవి ప్రాంతం అంటే గిరిజనులు రైతులు నివసించే ప్రాంతాలు అని, అడవి పరి రక్షణతో వణ్య ప్రాణులను గిరిజన, రైతులతో పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి ప్రణాళికతో పైలెట్ ప్రాజెక్టు ద్వారా వారికి ఆర్థిక భరోసా గా రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ద్వారా ఎప్పుడు సహాయం ఉంటుందని తెలిపారు. చెట్లు లేనిదే మనిషి మనుగడ లేదు చెట్లను పోషించి రక్షించే పెంచాలి అని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. ఖమ్మం జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి వి ఎస్ ఎస్ మార్ట్ ద్వారా తల్లాడ సర్కిల్లో ఐదుగురు సభ్యులతో సంఘం ఏర్పాటు చేసి నెలకు 20 వేల రూపాయల ఆదాయ భృతి కల్పించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సహాయంతో మంత్రి సూచనలతో పైలట్ ప్రాజెక్ట్ మూడు నెలల్లో ప్రారంభం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్, ఏఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మదనపు ఎస్పీ, కల్లూరు ఏసిపి వసుంధర అజయ్ యాదవ్, సీఐ ముత్తు లింగయ్య, ఎమ్మార్వో పోలీస్ సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్, మున్సిపాలిటీ కమిషనర్ మేడూరి రామచంద్ర రావు, ప్రభుత్వ సిబ్బంది, సర్పంచ్ లు, వైస్ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పసుమర్తి చందర్రావు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, దామల రాజు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేద్దాం..

(మొదటి పేజీ తరువాయి... )

మండల విద్యాశాఖ అధికారులు తో సమీక్షించటం జరిగింది. దీనిలో భాగంగా ప్రతి కాంప్లెక్స్ నుండి ఎంపిక చేయబడిన రిసోర్స్ పర్సన్తో త్వరలో మండల స్థాయిలో ఒక సమావేశం నిర్వహించి అందరూ ఉపాధ్యాయులను సమాయాత్త పరచాలని సూచించారు. అదేవిధంగా పిఎంశ్రీ పాఠశాలల లో అమలవుతున్న వివిధ ఇంటర్వెన్షన్స్ గురించి మరియు పిఎంశ్రీ పాఠశాలల విద్యార్థుల ఎక్స్పోజర్ విజిట్ మరియు ఇండస్ట్రియల్ విజిట్ల పైన సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, పిల్లల భద్రత–రక్షణ ప్రధానంగా చూసుకోవాలని పిల్లలలో ఉత్సకత పెంచుతూ, శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంచే విధంగా ఈ పర్యటనలు ఉండాలని సూచించారు. అదే విధంగా మండల విద్యాశాఖ అధికారుల స్కూల్స్ మానిటరింగ్, ఫేషియల్ రికగ్నిజం సిస్టం మరియు వివిధ ఆవాస ప్రాంతాల నుండి దూరంగా ఉన్న పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు రవాణా చార్జీలు చెల్లించుట గురించి, అపార్ కార్డుల జనరేషన్ గురించి మరియు స్కూళ్లలో విడుదలైన వివిధ రకాలైనటువంటి నిధుల వినియోగము పైన ఆరా తీశారు. అదేవిధంగా సమ్మర్ క్యాంపులు నిర్వహించిన 46 పాఠశాలల గురించి మరియు వివిధ పాఠశాలల్లో నిర్మాణం అవుతున్న బాల బాలికల టాయిలెట్ల గురించి సమీక్షించారు. డిజిటల్ ఇనిషియేటివ్స్ గురించి ఆరా తీస్తూ ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా తదితర డిజిటల్ వనరులను మన ఉపాధ్యాయులు ఎలా వినియోగించుకుంటున్నారని సమీక్షించారు. దీనిలో భాగంగా ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్, డిజిటల్ లెర్నింగ్ తదితర అంశాల పైన వివిధ సెక్టోరియల్ అధికారులు సమీక్షించారు. దీనిలో భాగంగా ఇద్దరు రిసోర్స్ పర్సన్ల చేత ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పైన మండల విద్యాశాఖ అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సెక్టోరియల్ అధికారుల



బృందం ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, సీఎం ఓ ప్రవీణ్ కుమార్, ఏ ఎస్వో భాను ప్రకాష్, మల్లిఖార్జున్, 21 మండలాల మండల విద్యాశాఖ అధికారులు మరియు 28 పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రెహనా, మధులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ సత్తుపల్లి ఏరియా ఉపాధ్యక్షుడిగా

# తీగల క్రాంతి కుమార్ నియామకం

- ఉత్తర్వులు జారీచేసిన ఐఎన్టీయూసీ అధ్యక్షులు , సెక్రటరీ జనరల్ సంజీవరెడ్డి , జనక్ ప్రసాద్



**సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి)** సింగరేణి లో నూతనంగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాకు ఐఎన్టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సంజీవ రెడ్డి, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ లు సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా తీగల క్రాంతి కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తీగల క్రాంతి కుమార్ సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు అత్యంత సన్నిహితుడుగా,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ముఖ్య అనుచరుడిగా ఉంటూ, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తూ కార్మికుల మన్ననలు పొందిన నాయకుడని,ఈ నియామకం పట్ల సత్తుపల్లి సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఐఎన్టీయూసీ నాయకత్వం పదవులను కేటాయించడం సంతోషంగా ఉందని, ఆనందం వ్యక్తం చేశారు. నాపై నమ్మకంతో సత్తుపల్లి ఐఎన్టీయూసీ యూనియన్ బాధ్యతలు అప్పగించిన అధినాయకత్వానికి ,జిల్లా మంత్రివర్యులు బట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్,రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ , ప్రతి కార్మికుడి పక్షాన ముందుండి పోరాటం చేస్తూ యూనియన్ బలోపేతానికి కృషిచేస్తానని తెలియజేశారు.

## ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్టులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కల్లూరు డిసెంబర్31(ప్రజా జ్యోతి ):** ఐ సి డి ఎస్ కల్లూరు ప్రాజెక్ట్ నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో సిడిపిఓ నిర్మలా జ్యోతి,ఏ సి డి పి ఓ రత్తమ్మ పాల్గొన్నారు. సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు సెక్టార్ అంగన్వాడీ టీచర్లు నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో సిడిపిఓ నిర్మలా జ్యోతి కేకును కట్ చేసి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అధునాతన టెక్నాలజీతో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు సేవలు అందిస్తున్నామన్నారు. లబ్దిదారుల నమోదు ఎఫ్ ఆర్ ఎస్, ఆపార్,ఆబార్ విధానంలో నమోదు చేసుకునే విధంగా నూతన విధానం ప్రవేశపెట్టా మన్నారు. ఐ సి డి ఎస్ ప్రవేశపెట్టిన నూతన విధానాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సూపర్వైజర్లు,అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు అందిస్తున్న సేవలు ప్రశంసించారు. కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలో పనిచేస్తున్న సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు, ఆఫీస్ సిబ్బంది సమిష్టి కృషి వలన కల్లూరు ప్రాజెక్ట్ అన్ని రంగాల్లో ముందుంది అన్నారు. ఇదే స్ఫూర్తితో నేటి 2026 సంవత్సరంలో కూడా అందరూ సమిష్టి కృషితో మంచి సేవలు అందించి ఐసిడిఎస్ కి ఉత్తమ పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ నూతన సంవత్సర సందర్భంగా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు.

## ఖమ్మం జిల్లాలో కుష్టువ్యాధి గాలింపు సర్వే పూర్తి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు
- జిల్లాలో అంచనా వేసిన జనాభా 15,77,120 9,44,943 మందికి పరీక్షలు
- జిల్లాలో సర్వే బృందాలు 2,55,363 ఇళ్ల సందర్శన. 1,369 మంది అనుమానితుల గుర్తింపు
- 5 కొత్త కేసులు గుర్తింపు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో ఈ నెల 18 నుంచి 31 వరకు నిర్వహించిన కుష్టు వ్యాధి గాలింపు చర్యల (LCDC Survey) సర్వే ముగిసింది. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 5 కొత్త కుష్టు వ్యాధి కేసులు గుర్తించడం జరిగింది.జిల్లాలో అంచనా వేసిన మొత్తం జనాభా 15,77,120 కాగా,బుధవారం వరకు 9,44,943 మందికి పరీక్షలు నిర్వహించాము .జిల్లాలో ఉన్న మొత్తం 3,67,012 ఇళ్లలో సర్వే బృందాలు 2,55,363 ఇళ్లను సందర్శించి పరిశీలనలు ఇంటింటి సర్వే చేపట్టారు.ఈ గాలింపు చర్యలలో భాగంగా 1,369 మంది అనుమానితులను గుర్తించి వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించగా తుది పరీక్షల అనంతరం 5 నిర్ధారిత కుష్టు వ్యాధి కేసులు నమోదు అయ్యాయి.గుర్తించిన బాధితులకు తక్షణమే ఉచిత మల్టీ డ్రగ్ థెరపీ చికిత్స ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. కుష్టువ్యాధి పట్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ప్రారంభదశలోనే గుర్తిస్తే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చు. చర్మంపై స్పర్శ లేకుండా వుండే లేతరంగు మచ్చలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి. రామారావు ప్రజలను కోరారు.

## నూతన సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- అంబేద్కర్ నగర్ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు



**తల్లాడ, డిసెంబర్31 (ప్రజా జ్యోతి)..** తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ గ్రామ ప్రజలకు గ్రామ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన ఐదేళ్లు గ్రామ ప్రజలందరికీ సర్పంచిగా సుపరిపాలన అందించానని గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దానని, ఆ అవకాశాన్ని కల్పించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రైతులు, ప్రజలు నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అభివృద్ధిలో ముందు ఉండాలని, గత సంవత్సరానికి,ఈ నూతన సంవత్సరం 2026 అభివృద్ధిలోనూ ముందుండాలని, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమాజలో టీచర్ల దే కీలక పాత్ర

- సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్



**కారేపల్లి, డిసెంబర్ 31,ప్రజా జ్యోతి:** ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ అన్నారు. సింగరేణి మండల కేంద్రం కారేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో సైన్స్ టీచర్ గా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన భీమవరపు కమల పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఎం పీఆర్వో దూదిపాళ్ళ విజయ్ కుమార్ మాట్లాడుతూ కొత్త కమలాపురం ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక విద్యను అందించిన కమల టీచర్ తోపాటు గ్రామంలో ఎంతోమంది ఉన్నత స్థితికి చేరడానికి దోహదపడ్డారని కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని నైపుణ్యాలను నేర్పించి వారిని సరైన మార్గంలో నడిపించే మార్గదర్శకులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సరైన దిశా నిర్దేశం చేస్తూ ఎందరినో తీర్చిదిద్ది వారి జీవితాల్లో వెలుగులు నింపగల శక్తి వంతులు ఉపాధ్యాయులే నని అన్నారు. అనంతరం కమల – శ్రీనివాసరావు దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బంధువులు, విద్యార్థులు కమల – శ్రీనివాసరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సర్పంచ్ మేదరి వీరప్రతాప్, సింగరేణి కాలరీస్ డీజీఎం హరి ప్రసాద్, హైస్కూల్ హెడ్మాస్టర్ శ్యామ్, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, రిటైర్డ్ ఎంఈఓ లు నున్న అప్పారావు, యేసుదాసు, రిటైర్డ్ ఉపాధ్యాయులు గాలి రంగారావు, ఎండీ బాబు, చెవుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## యువత నూతన ఆలోచనలతో ముందుకు సాగాలి

- అన్నారుగూడెం ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కేవీ)



**తల్లాడ, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ):** నూతన సంవత్సరంలో యువత కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని అన్నారుగూడెం ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) సూచించారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయన ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు.ఈ ఏడాది నుండి ప్రజలందరికీ మేలు జరుగుతుందని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, గ్రామాభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని వెల్లడించారు. ప్రజాప్రతినిధిగా గ్రామాభివృద్ధి కోసం నిరంతరం సంక్షేమ పథకాలు తీసుకొచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తల్లాడ మండల, అన్నారుగూడెం గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలి

- ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి.

**కల్లూరు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** కల్లూరు పట్టణంలో సిపిఎం పార్టీ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సమావేశం చలమాల విఠ్ఠలావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో నమోదు చేసుకున్న రైతులకు అవసరమైన యూరియా విడతలవారీగా అందజేస్తుందని చెబుతున్నారు. దీని వలన పంట పైన పంట దిగుబడి పైన తీవ్రత ప్రభావం చూపుతుందని అలాగే చదువు రాని రైతులు స్మార్ట్ఫోన్ లేని రైతులు చాలా ఇబ్బందులు పడే అవకాశం ఉందని యూరియా సరఫరా లో పాత పద్ధతిలో సొసైటీలో డీలర్ల వద్ద రైతులు నేరుగా కొనుగోలు చేయడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన రుణ సదుపాయం, విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు విస్తృత సేవలు అందించే సొసైటీలు టిసిసిబి లకు సభ్యులకు ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణ అర్జున్ రావు, అయినాల రామలింగేశ్వర రావు కొలికి పోగు సర్వేశ్వర రావు పాల్గొన్నారు.

# నూతన లక్ష్యాలతో ప్రజలు బాటలు వేసుకోవాలి

- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్



**తల్లాడ, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):**కొత్త సంవత్సరంలో ప్రజలంతా నూతన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు పరితపించాలని సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత, గొల్లగూడెం మాజీ సర్పంచ్ నారపోగు వెంకట్ సూచించారు. పండగ పూట ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర మంత్రులు సుపరి పాలన అందిస్తున్నారని వెల్లడించారు. ఈ ఏడాది నుంచి ప్రజలందరికీ మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వెంకోజి చిత్రపటానికి నివాళులర్పించిన ఎంపీడీవో, మాజీ ఎంపీపీ



**కారేపల్లి, డిసెంబర్ 31, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని వెంకటియా తండా గ్రామ పంచాయతీకి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య వెంకోజి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మంగళవారం ఆయన దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి మండల ఎంపీడీవో, పి. శ్రీనివాసరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్ ఆ సరే వెంకోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఇంక్లూజి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు.. మండల ఫీల్డ్ అసిస్టెంట్లు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకట్య తండా మాజీ సర్పంచ్ వాంకుడోత్ కృష్ణ, వాంకుడోత్ గోపాల్, గుగులోత్ శోభన్ నాయక్, మాలోత్ దేవ్ సింగ్, బానోత్ మంగ్య, డీలర్ నారాయణ, గూగులోత్ మోహన్, గ్రామ ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొని మృతుని చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.

# వేంసూరు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- వేంసూరు SI కవిత
- వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని లోని వివిధ ప్రాంతాలలో ఉన్న ప్రజలు న్యూయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- ఇతరులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



**వేంసూరు డిసెంబర్ 31 ప్రజాజ్యోతి:** యువకులు మద్యం సేవించి వాహనాలు నడిపిన, సైలెన్సర్లతో ధ్వని శబ్దాలు చేసిన కఠిన చర్యలు తప్పవు, సౌండ్ బాక్సులతో శబ్దాలు చేయరాదు. యువత మద్యం మత్తులో గొడవలు, అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించేది లేదు. యువకులు అర్ధరాత్రిలో త్రిబుల్ రైడింగ్ చేసిన రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న చర్యలు తప్పవు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగరాదుఅతివేగం, రాష్ డ్రైవింగ్ చేయరాదుమహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించరాదు శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ చేయకూడదని తెలిపారు.

# బాధ్యతాయుత విధినిర్వహణతో డిపిఓగా ఆశాలత ప్రజల మన్ననలు పొందారు: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ఉద్యోగ జీవితం ముగిసినా, అందించిన సేవా భావం చిరస్థాయిగా నిలుస్తుంది
- ఖమ్మం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో డిపిఓ ఆశాలతను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో గత 31 సంవత్సరాలుగా డిపిఓ ఆశాలత వివిధ హోదాలలో పని చేస్తూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఎన్ఎస్పీ క్యాంప్‌లోని డి.పి.ఆర్.సి.మీటింగ్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆత్మీయాభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి డిపిఓ దంపతులు ఆశాలత కమల్ రాజ్ లను జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఆశాలత చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలతో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితం అంతటా అంకితభావంతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తెచ్చారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు.విధినిర్వహణలో నిరంతరం తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యుల సహకారం కూడా ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆశాలత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఆనందభరితమైన భావి జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి బి. శ్రీనివాస్, వెంకటపతిరాజు, రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి , ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**త్రివేణి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కటింగ్ చేసి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే కొత్త సంవత్సరం క్యాలెండర్లను అందరికీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా 2025 వ సంవత్సరం పూర్తయి 2026 వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న శుభ సందర్భంలో లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని 2025 వ సంవత్సరంలో పొందిన శుభాలు ఆనందదాయకమైన అంశాలను మననం చేసుకుంటూ విచారకరమైన విషయాలను మాత్రం మరిచిపోతూ తిరిగి ఆనందాన్ని పొందడానికి నూతన సంవత్సరంలోకి అడుగు పెడదామని పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ సర్వ శుభాలు శుభ ఫలితాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా,నయీమ్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంగారం గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు మధుబాబు



**సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి ):**గంగారం గ్రామ ప్రజలకు గత సంవత్సరం ముగిసిన సందర్భంగా రాబోయే నూతన సంవత్సరానికి, గంగారం గ్రామ అధినేత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన ) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు ) ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం సందర్భంగా, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని, గడిచిన సంవత్సరం కంటే ఈ 2026 సంవత్సరం ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా నిలబడాలని, ప్రతి ఇంట చిరునవ్వుతో ఉండాలని, గ్రామ ప్రజలందరికీ, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,నూతన పాలకవర్గానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖమ్మం,భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి వర్యులు తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా ప్రజలందరికీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.2026 కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సింగరేణి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్.



**కారేపల్లి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగస్తులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు వైరా ఎమ్మెల్యే మాలో త్ రామదాసు నాయక్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. నేడు బుధవారం ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా మండల వాస్తవ్యులు అందరికీ ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ప్రశాంతమైన జీవన విధానం సాగించాలని ఆయన తెలిపారు.



- కుల మతాలకు అతీతంగా అభివృద్ధి
- గంగారం గ్రామానికి నేను అండగా ఉన్నాను..ప్రతి ఒక్కరి గుండెల్లో ధైర్యం నింపిన మధు
- సమస్యలేని గంగా రంగా తీర్చిదిద్దటమే నా ధ్యేయం దాసరి



# గంగారం బాద్ షా మధుబాబు....!!!

**సత్తుపల్లి డిసెంబర్31(ప్రజా జ్యోతి):** నేటి ఆధునిక సమాజంలో ప్రతి ఒక్క ఊరు లో, ప్రతి ఒక్క కుటుంబంలో,నేను నా కుటుంబం కోసం ఎంత సంపాదించాను, వాళ్ళ భవిష్యత్తుకు ఎంత కూడబెడితే నా కుటుంబం బాగుంటుంది అనే రోజులలో, ఆస్తులు మీద ఆస్తులు,అంతస్తులు పెంచుకొని నా ధోరణి అనేది కాకుండా మన ధోరణి, మన వాళ్లు,మన ఊరు,మన గ్రామం,ఆ గ్రామానికి మనం ఏమి చేయాలో, ఏమి చేస్తే ఊరు, ఊరిలో ఉన్న ప్రజలు సంతోషంగా ఉంటారు అనే దీర్ఘాలోచన కలిగిన మంచి మనసున్న మహారాజు గంగారం బాద్ షా గా,ప్రతి ఒక్కరి గుండెలో ఆయన చిరస్థానాన్ని సంపాదించుకొని అభివృద్ధి చేయటం,గంగారం కీర్తి ప్రతిష్టలను పెంచి, గంగారాన్ని బంగారం గా తయారు చేయుట కోసం ఆయన పడే తపన అంతా ఇంత కాదు,మాటలతోనే కాదు చేతల్లోని కూడా ఆయనకు ఆయనే సాటి అనే విధంగా గంగారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ, అభివృద్ధి ప్రదాత, అందరికీ సుపరిచితుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) చేసే సేవలు అంతా ఇంతా కాదు, ప్రతి నోటీ నుండి వచ్చేది ఆయన మాటే అనుకుంటున్నారు అనే విషయంలో కచ్చితంగా నిజంగా నిరూపిస్తున్నారు. దాసరి కుటుంబం తరతరాల నుంచి గంగారాన్ని అభివృద్ధి బాటలో నడిపించడం నిజంగా వారి సేవలు రాష్ట్రానికి ఆదర్శంగా ఉన్నాయి. క్రైస్తవ దేవాలయాలు,హిందూ దేవాలయాలు,మసీదులు అన్ని కులాలకు కమ్యూనిటీ హాల్ లు, యానాదుల కుటుంబాలకు చుట్టూ ప్రహరీ కట్టించ, వరద తాకిడి లేకుండా మనోధైర్యం నింపడంతో పాటు, వరదల సమయంలో ఆపద్బాంధవుడు లాగా ఆదుకున్న యువ నాయకుడు, గ్రామంలో జలగం నగర్ 1,2, తూర్పు బజారులో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది కి గురి అవుతుంటే, మూడు బోర్లు వేపించి వారికి మంచినీటి దాహార్తిని తీర్చిన ఘనత, కరెంటు స్తంభాలు దూరంగా ఉండటంతో 150 కరెంటు స్తంభాలు ఏర్పాటు చేపించి, వాటికి వీధి దీపాలు ఏర్పాటు చేసి గంగారం గ్రామానికి వెలుగులు నింపిన మహనీయుడిగా పేరు తెచ్చుకున్నారు. బేతుపల్లి చెరువు బతుకమ్మ నిమజ్జనం కోసం ప్రజలు ఇబ్బంది పడుతుంటే బతుకమ్మ ఘాట్ ఏర్పాటు చేపించారు. గ్రామంలో కూర్చునేందుకు 400 బల్లలు, నిరుపేద విద్యార్థులకు ఉచిత చదువు, చుట్టూ ప్రక్కల పాఠశాలలకు ఉచితంగా నోట్ బుక్స్, పాఠశాల అదనపు గదులు నిర్మాణం, మసీదు సదర్ కోసం స్థలం ఏర్పాటు, కబరిస్తాన్ కు చుట్టూ ప్రహరీ, ప్రకాష్ నగర్ కాలనీలో గత 10 సంవత్సరాల నుంచి లో వోల్టే సమస్యతో ఇబ్బంది పడుతూ, మంచినీరు రాక ప్రజలు అల్లాడుతుంటే సమస్యను తెలుసుకొని ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి,తాగునీరు సమస్యను తీర్చారు. వాళ్లకు డ్రైనేజీ సమస్య,సిసి రోడ్ల సమస్యలు పూర్తిగా క్లియర్ చేసి ప్రకాష్ నగర్ కాలనీని అద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత మధు బాబుకి దక్కింది. ప్రయాణికులు బస్ షెల్టర్ లేక నానా అవస్థలు పడుతుండే మెయిన్ రోడ్ లో బస్సు షెల్టర్ ఏర్పడి చేపించారు. పండగలకు పబ్బాలకు, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండే విధంగా ఆయా దేవాలయాలలో స్వీట్ బాక్సు్లు పంపిణీ చేపించి,ప్రతి ఒక్కరి నోములో సంతోషాన్ని చూసే ఘనతను వారికి ఏర్పాటు చేపించారు. గంగారం గ్రామానికి ఓ మంచి వ్యక్తి సర్పంచిగా కావాలని గ్రామస్తులందరూ ఎన్నుకొని సర్పంచ్ అభివృద్ధిగా నిలబెడితే వారిని గెలిపించే బాధ్యత మీది,గంగారాన్ని బంగారం లాగా మార్చే బాధ్యత నాది అనే మాట ప్రకారం గెలిచిన అతి కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ పంచాయతీ ఆఫీస్ కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్,అధికారులతో కలిసి శంకుస్థాపన చేసిన మరుక్షణంలోనే శరవేగంగా ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరికి అనుకూలంగా ఉండేందుకు అధికారులు అందరూ ఒకేచోట ఉంటే ప్రజలకు ఇబ్బంది ఉండదనే సొంత ఆలోచన తోటి, ఇంటిగ్రేటెడ్ ఆఫీసు నిర్మాణాన్ని చేపట్టారు. గ్రామంలో ప్రతిరోజు ఏమి జరుగుతుందని, కాంగ్రెస్ యూత్ సభ్యులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఏదైనా సమస్య ఉంటే వెంటనే పరిష్కరించే విధంగా ఆయన సలహాలతో మధుబాబు యూత్ ముందడుగు వేస్తుంది. చాకలి ఐలమ్మ భవనం, కమ్యూనిటీ హాల్ వంటివి గంగారం కీర్తి ప్రతిష్టలను పెంచుతున్నాయి. చాలామంది ఇంటి స్థలాలు ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న క్రమంలో,ఖాళీగా ఉన్న స్థలాన్ని నిరుపేదలకు ఇవ్వాలని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నారు. ఎంత సంపాదనఉన్నా ఇంకొకరికి పెట్టే మనస్తత్వం అందరికీ ఉండదు, కానీ దాసరి మధు మోహన్ రెడ్డికి మాత్రం పదిమందికి సహాయం చేసే మనస్తత్వం ఉండటంతో ప్రజాప్రతినిధులే గంగారం గ్రామస్తులు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. ఇంత మంచిగా అభివృద్ధి చేస్తుండటంతో గంగారం గ్రామస్తులంతా ఆయనను ఒక దేవుడు లాగా,ఒక అభివృద్ధి ప్రదాతగా,ఒక శ్రీమంతుడుగా,ఇంకా అభివృద్ధి చేయాలని ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని మన స్ఫూర్తిగా వారందరూ కోరుకుంటున్నారు. కులమత బేధాలు లేకుండా అందర్నీ ఒకే విధంగా,ఒకే మాట పై నడిపిస్తూ, ప్రతి ఒక్కరికి నేను ఉన్నాను అనే గుండె ధైర్యాన్ని నింపుతున్నారు. సినిమాల్లో చూసిన విధంగా సేవలకు ప్రతిరూపంగా ఆయన చేసే సేవలు చిరస్థాయికి నిలిచిపోతున్నాయి. ఇలాంటి వ్యక్తులు ఆనాటి సమాజంలో మదర్ తెరిసా లాంటి వాళ్ళనే చూశారు, అదేవిధంగా గంగారం గ్రామంలో మధుమోహన్ రెడ్డిని మాత్రమే చూస్తున్నారు. ఏది ఏమైనా గంగారం గ్రామస్తులు ఏనాడో చేసుకున్న అదృష్టం అని, ఇంకా ముందు ముందు ఇంకా అభివృద్ధి చేయాలని కోరుకుందాం.











# 2026 -నూతన ఆంగ్ల సంవత్సర, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణా శాఖ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,ఖమ్మం క్యాంపు కార్యాలయంలో రూపొందించిన 2026 నూతన ఆంగ్ల సంవత్సర ,తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణను మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భావించారు గత 11 సంవత్సరములు నుండి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ను రూపొందించడం జరుగుతున్నదని అన్నారు.తదనంతరం మంత్రి కి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించడమైనది ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు శ్రీ నూనె భాస్కర రావు ,నూనె అరవింద్ ,తాటి పెల్లి రాజన్న , తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏడాదిని స్వాగతిస్తూ

- **అనాధలకు అండగా నిలిచిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
- **అన్నం ఫౌండేషన్ ఆశ్రమంలో రగ్గుల పంపిణీ**
- **ఎంపీ తరపున అనాధలకు అందజేసిన సీనియర్ న్యాయవాది స్వామి రమేష్**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**నూతన సంవత్సరం – 2026 ఆగమనాన్ని ఆహ్వానిస్తూ.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం పలువురు అనాధలకు,మతిస్థిమితం లేని వారికి ఈ చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. రగ్గులు వితరణ చేసి తన సేవా తత్పరతను చాటుకున్నారు. ఈ మేరకు నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారికి రగ్గులు, కంబళ్లు పంపించారు. వీటిని సీనియర్ న్యాయవాది స్వామి రమేష్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు స్పందిస్తూ..అనాధల దీనస్థితిని చూసి చలించి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రగ్గులు అందించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఏఎంసి ఆనంద్



**సత్తుపల్లి డిసెంబర్31**(ప్రజా జ్యోతి) :సత్తుపల్లి,వేంసూర్ రైతులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ప్రజలు నూతన సంవత్సరం ప్రతి ఒక్కరూ, సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అభివృద్ధిలో ముందు ఉండాలని, గత సంవత్సరానికి,ఈ నూతన సంవత్సరం 2026 అభివృద్ధిలోనూ ముందుండాలని, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిసిసి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

- **ముఖ్య అతిథులుగా అధ్యక్షులు నూతి సత్య నారాయణ**
- **గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,**
- **శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శ్రేణులతో కలిసికేక్ కటింగ్**





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవనంలో బుధవారం 2025 సంవత్సరానికి వీడ్కోలు పలికి,2026 నూతన సంవత్సర వేడుకలను శాసన సభ మాజీ సభ్యులు కొండబోవాల కోటేశ్వరరావు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలకు 2026 సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కాంగ్రెస్ పరజపాలన ప్రభుత్వం ముఖ్య మంత్రి వర్యులు, ఉప ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహచర మంత్రి వర్గ సభ్యులకు, శాసన సభ సభ్యులకు అధికార గణానికి,మన రాష్ట్రానికి అభివృద్ధి, సమృద్ధి, ఐక్యతతో నిండిన సంవత్సరంగా మారాలని, ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు పెరిగి,సామాజిక న్యాయం, సమానత్వం సాధించబడేలా ప్రభుత్వాల కృషి అందిస్తామని అన్నారు. మీ అందరి సహకారంతో మనం కలిసి మరింత బలమైన, సుఖవంతమైన భవిష్యత్తును నిర్మిస్తామన్నారు.అదే విధంగా జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ,కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, అదే విధంగా నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ జిల్లా, నగర ప్రజలకు, నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, పట్టాభి,వెంకటయ్య, బెడద సత్యనారాయణ, రంగా జనార్ధన్, వెంకట కృష్ణ,ముళ్ళపాటి సీతారాములు, తిరుమలశెట్టి జయప్రకాష్‌నాయుడు, వసీం, గజ్జి సూర్యనారాయణ వేల్పుల మురలి , మెరుగు రత్నరాజు, తూములూరి లక్ష్మీ నరసింహారావు, కల్వకుంట్ల గోపాల్,మహమూద్, చల్లా ప్రతిభరెడ్డి, అన్నపూర్ణ, చంద్రిక, సుగుణ, సుకన్య, యాసిన్, యశ్వంత్,నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణ స్థలము విగ్రహ ప్రతిమ మావే అంటున్న స్థల దాతలు





**తల్లాడ, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):**ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రేజర్ల గ్రామంలో కొలువై ఉన్నా ఆంజనేయ స్వామి గుడి శివాలయము అన్నీ నిర్మాణాలు మా స్థలంలో నిర్మించినవే వీటి పై మాకు మాత్రమే సర్వ హక్కులు ఉన్నాయి అంటూ తాళాలు వేసి నిరసనలు తెలిపిన బాధిత మహిళలు..సర్వే నంబర్ 129/అ 27,1/2 ఇరవై ఏడు కుంటల న్నర వారసత్వం భూమిలో నందిగామ శ్రావణి తండ్రి గోసు వెంకయ్య అను ఇతని కూతురికి పసుపు కుంకుమ క్రింద ఇచ్చినారు ప్రస్తుత ఆ దేవాలయ నిర్మాణ భూమి సాగు చేస్తున్న క్రమంలో అంజినేయ స్వామి విగ్రహ ప్రతిమ లభించిన ధి.06/02/1998 నుండీ చిన్న పాక వేసి భక్తుల విరాలాళాతో ఈ రోజు వరకు అభివృద్ధి చెందిన సంగతి విధితమే.ఈ శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయ కమిటీ పేరుతో మా అనుమతి ప్రమేయం లేకుండా స్థానిక నాయకులు పెద్దలు అధికార బలం,ధన బలం, ప్రజా బలం,ప్రయోగించి మమ్ములను గుడిలోకీ ప్రవేశించనియకుండా వేదిస్తూ అక్రమ కేసులు బాణాయిస్తూ దాడులు దౌర్జన్యాలకు దిగుతున్నారు కనుక కోర్టును ఆశ్రయించాము కోర్టు మాకు అనుకూల తీర్పు ఇచ్చింది ఈ దేవాలయం పై సర్వ హక్కులు మావే అంటూ తాళాలు వేసి నిరసనలు చేస్తున్నాము అంటూ మీడియా ముందు వారి గోడు వినిపించారు.కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశానుసారం విచారణ నిమిత్తం హాజరైన సీనియర్ అసిస్టెంట్ అభిరామ్, తల్లాడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ కాజా మోహి యుద్దీన్, సర్వేయర్ స్వాతి, (జీ పి ఓ) గ్రామ పరిపాలన అధికారి ప్రమీల, మరియు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొని ఇరువర్గాల వాంగ్మూలం స్వీకరించి జిల్లా అధికారులకు అందిస్తాము అంటూ పాత్రికేయులకు వివరించడం జరిగింది.ఈ దేవాలయ స్థలము నూతన కమిటీ, గుడి రిజిస్ట్రేషన్ నంబర్ 90/2025 సంఖ్యలతో నమోదు చేయబడిన నందిగామ శ్రావణి మరియు ఆదర్స్ పేరుతో నిర్ధారించి జారీ చేయడం జరిగింది అంటూ వివరించిన బాధిత మహిళలు ఈ కార్యక్రమం..చైర్మన్ యన్ శ్రావణి, జేయమ్మ, రుక్మిణి, అరుణ శ్రీ లక్ష్మి, భద్రమ్మ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా పాత కమిటీ సభ్యులు, కొమ్మినేని ప్రభాకర్, రావు విద్యాసాగర్,కృష్ణ రావు, రాము, రామదాసు,రాంబాబు, నరసింహారావు, నాగేశ్వరరావు, గోపాలరావు నరేష్, లక్ష్మయ్య,వెంకటయ్య, శ్రీను, కృష్ణయ్య,గోపాలరావు, తదితరులు పాత కమిటీగా పాల్గొన్నారు సదరు వ్యక్తులను వివరణ కోరగా స్పందించని వైనం.

